ప్రజాశక్తి

శుక్రవారం 16 ఆగస్టు 2024

5

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు



విద్యా రంగ సమస్యలు పరిష్కరించండి : యుటిఎఫ్

ప్రజాశక్తి-నెల్లూరు : ప్రభుత్వ విద్యా రంగంలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని యుటిఎఫ్ దశల వారీ పోరాటానికి శ్రీకారం చుట్టింది. రెండవ దశ పోరాటంలో భాగంగా ఎంఎల్‌సిలకు వినతిపత్రాలు అందజేయాలని రాష్ట్ర కమిటీ పిలుపు నిచ్చింది. ఈ క్రమంలో గురువారం సర్వేపల్లి ఎంఎల్‌ఎ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డికి యుటిఎఫ్ జిల్లా శాఖ వినతి పత్రం అందజేసింది. ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎస్ నవ కోటేశ్వరరావు సమస్యలను వివరించారు. జి.ఓ నెంబర్ 117 ని రద్దు చేయాలని కోరారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఒకటి నుంచి ఐదు తరగతులు నిర్వహించేటట్లు చూడాలని, అన్ని ఉన్నత పాఠశాలల్లో తెలుగు, ఇంగ్లీష్ మాధ్యమాలు సమాంతరంగా కొనసాగేటట్లుగా చూడాలని విజ్ఞప్తి చేశారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు వివి శేషులు,జిల్లా ప్రధాన కార్యదర్శి జి.వి చలపతి శర్మ, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఎం.సి అచ్యయ్య జిల్లా కోశాధికారి ఎ. మురళీధర్ రావు జిల్లా కార్యదర్శులు కె. నాగరెడ్డి ఎస్.కె.భాజావలి ఎస్. సురేంద్రబాబు,జి. దయాకర్ ఉన్నారు.

అవినీతి రహిత సమాజాన్ని నిర్మిద్దాం..

78వ స్వాతంత్ర్య వేడుకల్లో మంత్రి పి.నారాయణ - శకటాల ప్రదర్శన, పతకాలు అందజేత

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

ఆధునిక సాంకేతికత అండగా గ్రామాలు, పట్టణాల సర్వతోముఖాభివృద్ధికి తద్వారా అవినీతి రహిత సమాజాన్ని నిర్మించడానికి తమ ప్రభుత్వం అకుంఠిత దీక్షతో పనిచేస్తుందని, అందులో ప్రజలు భాగస్వాములు కావాలని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ అన్నారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నగరంలోని పోలీసు కవాతు మైదానంలో అంగరంగ వైభవంగా జరిగిన వేడుకల్లో మంత్రి నారాయణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కలెక్టర్ ఒ. ఆనంద్, ఎస్‌పి కృష్ణకాంత్ వెంట రాగా పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. మంత్రి నారాయణ మాట్లాడుతూ పిఎం.కిసాన్ పథకం కింద అర్హులైన ఒక లక్ష 65 వేల 940 మంది రైతు కుటుంబాలకు 2 వేల రూపాయలు చొప్పున 17వ విడతగా 3కోట్ల 31 లక్షల రూపాయలు రైతుల ఖాతాల్లో జమచేశామన్నారు. అదేవిధంగా 2024 ఖరీఫ్‌లో 50 శాతం రాయితీపై 5 వేల 828 క్వింటాళ్ల పచ్చిరొట్ట విత్తనాలను 17 వేల 731 మంది రైతులకు పంపిణీ చేశామన్నారు. 2024-25 సంవత్సరంలో 38,330 సి సి ఆర్ సి కార్డులు ఇవ్వాలని లక్ష్యకాగా, ఇప్పటి వరకు 23,200 కార్డులు ఇవ్వడం జరిగిందన్నారు. . జిల్లాలో ఉద్యాన పంటల అభివృద్ధికి "సమీకృత ఉద్యాన అభివృద్ధి మిషన్ తో సాటే వివిధ పథకాల కింద 2 కోట్ల 55 లక్షల రూపాయల రాయితీని 1,153 మంది రైతుల ఖాతాల్లో జమ చేశామన్నారు. కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ అవస్థాపన నిధి కింద జిల్లాలో 25 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పరధిలో 49 బహుళ ప్రయోజన సౌకర్య గోదాములు మంజూరయ్యాయి. 43 గోదాములు నిర్మాణం పూర్తి కాబడి సంఘాలకు అప్పగించామన్నారు. 78 టిఎంసిల స్థూల నిల్వ సామర్థ్యం గల సోమశిల రిజర్వాయరు కింద 2023-24 ఖరీఫ్ పంటకు గాను 28.431 టి.యం.సి.ల నీటితో 3,41,967 ఎకరాల ఆయకట్టు సాగు చేయబడిందన్నారు. నెల్లూరు నగరంలో 83 కోట్ల 70 లక్షల రూపాయల వ్యయంతో సర్వేపల్లి కాలువ రిటైనింగ్ వాల్స్ నిర్మాణ పనులు 40 శాతం పూర్తి చేసామన్నారు, జాఫర్ సాహెబ్ కాలువ గోడల నిర్మాణ పనులు 75 కోట్ల 3 లక్షల రూపాయల వ్యయంతో పురోగతిలో ఉన్నాయన్నారు. 9 కోట్ల 40 లక్షల రూపాయల వ్యయంతో వెంకటాచలం మండలంలో సర్వేపల్లి రిజర్వాయరు శాశ్వత పునరుద్ధీకరణ పనులు 60 శాతం పూర్తి చేస్తామన్నారు. విడవలూరు మండలంలో ముదివర్తి పాలెం, ముదివర్తి మధ్యన పెన్నా నదిపై సబ్ మెర్సిబుల్ కాజ్ వే నిర్మాణ పనులు 81 కోట్ల 60 లక్షల రూపాయల వ్యయంతో పురోగతిలో ఉన్నాయన్నారు. పెన్నా నదికి ఇరువైపులా కరకట్టల నిర్మాణ పనులు 81 కోట్ల 85 లక్షల రూపాయల వ్యయంతో పురోగతిలో ఉన్నాయన్నారు. జిల్లాలో పారిశ్రామి కీకరణలో భాగంగా గుడ్లూరు మండలంలో 850 ఎకరముల విస్తీర్ణంలో 3,700 కోట్ల రూపాయల వ్యయంతో రామాయపట్నం పోర్ట్ నిర్మాణం వేగవంతంగా జరుగు చున్నదని. పోర్డువలన సుమారుగా 5 వేల మందికి ప్రత్యక్షం గాను, 15 వేల మందికి పరోక్షంగాను ఉద్యోగావ కాశాలు లభిస్తాయన్నారు. పోర్ట్ ఆధారిత, ఇతర పరిశ్రమల కూడలి స్థాపనకు 4,150 ఎకరాల విస్తీర్ణంలో 50 వేల కోట్ల రూపాయల పెట్టుబడితో పరిశ్రమలు స్థాపించి 50 వేల మంది నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు కల్పించుటకు ఏర్పాట్లు చురుకుగా చేస్తున్నామన్నారు. బోగోలు మండలంలో జువ్వలదిన్నె గ్రామం వద్ద 288కోట్ల 86 లక్షల రూపాయలతో ఫిషింగ్ హార్బర్ నిర్మాణ పనులు పురోగతిలో వున్నవని, ఈ హార్బర్ నిర్మాణం తో సుమారు 1,250 పడవలకు బెర్తింగ్ సదుపాయం కలుగుతుందని, ప్రత్యక్షంగా 4 వేల మంది మత్స్యకారులకు, పరోక్షంగా మరొక 6 వేల మందికి లబ్ధి చేకూరనుందన్నారు. జిల్లాలో 113 మినీ ఫిష్ వెండింగ్ యూనిట్లు స్థాపించబడి, గ్రామీణ, పట్టణ వినియోగదారులకు పౌష్టికా హారమైన మత్స్య ఉత్పత్తులు అందించ బడుచున్నా యన్నారు. ఈ వేడుకలకు జెడ్‌పి చైర్ పర్సన్ అనం అరుణమ్మ, నెల్లూరు నగరపాలక సంస్థ మేయర్ స్రవంతి, పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, శాసన సభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ కార్తీక్, నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ సూర్య తేజ, కందుకూరు సబ్ కలెక్టర్ విద్యాధరి ముఖ్య అతిధులు గా హాజరయ్యారు. శకటాల ప్రదర్శిన ఆకర్షించింది. వివిధ పాఠశాల విద్యార్థులు ఆట. పాటలు అలరించాయి. ప్రతిభ కనపరిచిన ఉద్యోగులు, సిబ్బందికి మంత్రి ప్రశంసాపత్రాలు అందజేశారు.

జాతీయ జెండాను ఆవిష్కరించి సెల్యూట్ చేస్తున్న మంత్రి పి. నారాయణ, పక్కన కలెక్టర్,ఎస్‌పి

గిరిజన సాంప్రదాయ నృతం చేస్తున్న విద్యార్థినులు

ఆకట్టుకున్న వైద్య ఆరోగ్య శాఖ శకటరం

నేడు గవర్నర్ రాక

ప్రజాశక్తి-నెల్లూరు

రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీం 16, 17 తేదీల్లో నెల్లూరులో పర్యటించనున్నారు. 16వ తేదీ మధ్యాహ్నం 3.10 గంటలకు రాజ్ భవన్ నుంచి బయలుదేరి విజయవాడ రైల్వే స్టేషన్ చేరుకుంటారు. రైలులో రాత్రి 7.18 గంటలకు నెల్లూరు రైల్వే స్టేషన్ చేరుకుంటారు. అనంతరం నగరంలోని ఆర్ అండ్ బి అతిథి గృహం చేరుకుని రాత్రి బస చేస్తారు. 17వ తేదీ ఉదయం 10.15 గంటలకు ఆర్ అండ్ బి అతిథి గృహం నుంచి పోలీస్ పరేడ్ గ్రౌండ్ చేరుకుంటారు. 10.30 గంటలకు ఉపరాష్ట్రపతికి స్వాగతం పలుకుతారు. ఉదయం 10.35 గంటలకు పోలీస్ పరేడ్ గ్రౌండ్ నుంచి వెంకటాచలంలోని అక్షర విద్యాలయానికి చేరుకుంటారు. 10.50 గంటలకు అక్షర విద్యాలయం నుంచి బయలు దేరి వెంకటాచలంలోని స్వర్ణ భారత్ ట్రస్ట్ కు చేరుకుంటారు. 10.50 గంటల నుంచి మధ్యాహ్నం 2.30 గంటల వరకు స్వర్ణ భారత్ ట్రస్ట్ 23వ వార్షికోత్సవ వేడుకల్లో గవర్నర్ పాల్గొంటారు. మధ్యాహ్నం 2.35 గంటలకు స్వర్ణ భారత్ ట్రస్ట్ నుంచి బయలుదేరి మధ్యాహ్నం 2.50 గంటలకు పోలీస్ పరేడ్ గ్రౌండ్ చేరుకొని ఉపరాష్ట్రపతికి వీడ్కోలు పలుకుతారు. సా యంత్రం 6 గంటలకు రైల్వే స్టేషన్ చేరుకుని విజయవాడ వెళ్తారు.

నేడు సిఐటియు బహిరంగ సభ

మూడ్రోజులు రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలు

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలు నేటి నుంచి మూడు రోజులు నగరంలో నిర్వహించనున్నారు. నేడు సాయంత్రం 4 గంటలకు భారీ ర్యాలీ, బహిరంగ సభ ఏర్పాటు చేశారు. స్థానిక వివిఎం కాం పౌండ్ నుంచి ఆర్టీసీ వరకు భారీ ర్యాలీ నిర్వహిస్తారు. అనంతరం నర్తకి సెంటర్లో బహిరంగ సభ ఏర్పాటు చేశారు. జిల్లా నలుమూలల నుంచి భారీగా కార్మికులు ఈ ర్యాలీ, బహిరంగ సభకు హాజరుకానున్నారు. బహిరంగ సభలో సిఐటియు ఆల్ ఇండియా అధ్యక్షులు హేమలత, రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎవి నాగేశ్వరావు, సిహెచ్ నర్సింగరావుతోపాటు సిఐటియు ముఖ్యనేతలంతా హాజరుకానున్నారు. 17,18 తేదీల్లో డాక్టర్ జెట్టి శేషారెడ్డి ఆడిటోరియంలో రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలు నిర్వహించనున్నారు. రాష్ట్ర నలుమూలల నుంచి సుమారు 150 మంది వరకు నాయకులు హాజరుకానున్నారు. మూడు రోజులు పాటు జరిగే సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలు విజయవంతం చేయడానికి జిల్లా సిఐటియు నాయకులు పనిచేస్తున్నారు. నూతన ప్రభుత్వం ఏర్పాటు వేళ, రాష్ట్రంలో కార్మికుల పరిస్థితులు, భవిష్యత్ ఉద్యమాలకు ఈ సమావేశాలు దిశానిర్దేశం చేస్తాయని సిఐటియు నాయకులు తెలిపారు.

చిల్డ్రన్ పార్కు రోడ్లలో సిఐటియు పతాకాలు రెపరెపలు

ప్రజల హృదయాల్లో నరసింహం

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వె. వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి-గుడ్లూరు : నూతలపాటి నరసింహం పేద వర్గాల కోసం నిరంతరం సేవలందించి ప్రజల హదయాల్లో శిరస్మరణీయలుగా చెరగని ముద్ర వేశారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వై వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. గుడ్లూరు మండలం, చేవూరులో నూతలపాటి నరసింహం సంస్కరణ సభ బి వెంకటేశ్వర్లు అధ్యక్షతన గురువారం జరిగింది. ఈ సభలో వై వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నూతలపాటి నరసింహం జీవించినంత కాలం ఆదర్శవంతంగా ఉన్నారన్నారు. నరసింహం త్యాగఫలితంగా చేవూరు గ్రామం అభివద్ధి చెందడమే కాక ప్రకాశం నెల్లూరు జిల్లాల్లో గుర్తింపు పొందారన్నారు. అభ్యుదయ భావాల బాటలో కుటుంబ సభ్యులందరిని నడిపించడం ఆయనకే సాధ్యమైందని వెంకటేశ్వర్లు గుర్తు చేశారు. సిపిఎం పోలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు పంపిన సందేశాలను మధుసూదన్ రావు చదివి వినిపించారు. తొలుత నరసిం హం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. సాయి పబ్లిక్ స్కూల్ దగ్గర నుంచి ఆంధ్ర ప్రజానాట్యమండలి బందం సభ్యులు విప్లవ గీతాలు ఆలపిస్తూ నిర్వహించిన ర్యాలీ గ్రామస్తులు అకట్టుకుంది. ఒంగోలు రిమ్స్ కాలేజి హెచ్ఒడి సుధాకర్ మాట్లాడుతూ నూతలపాటి నరసింహం భౌతికకాయాన్ని మెడికల్ కాలేజీకి దానం చేసి వైద్య విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడ్డారన్నారు. నరసింహంను ఆదర్శంగా తీసుకుని మరణా నంతరం పార్థీవదేహాలు వృథాగా పోకుండా దానం చేయడం ద్వారా వైద్య రంగానికి దోహదం డాలన్నారు. నెల్లూరు జిల్లా సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, సీనియర్ నాయకులు చంద్ర రాజగోపాల్, జాలా అంజయ్య , వెంకటేశ్వర్లు, ఎస్‌ప గౌస్, గుడ్లూరు మండలం సిపిఎం కన్వీనర్ జి వెంకటేశ్వర్లు, పసుపులేటి పెంచలయ్య ,జి శ్రీనివాసులు ,జి బి వి కుమార్, కందుకూరు మహిళా సంఘం నాయకురాలు మున్వర్ సుల్తాన్, గుడ్లూరు మండలం సీనియర్ సిపిఎం నాయకులు మద్దిశెట్టి జాలయ్య, సిపిఎం కార్యదర్శి కే వెంకయ్య ,జి స్టాలిన్, ఎస్ విజయలక్ష్మి, రామాల శివరామిరెడ్డి ,రామకష్ణయ్య, పొట్లూరి రామచంద్రయ్య ,ఎస్.కె ఖాదర్ బాషా, చేవూరు సిపిఎం నాయకులు ఇరువురి బ్రహ్మయ్య, దన్యాసి పిచ్చయ్య ,నరసింహం సోదరులు వెంకటేశ్వర్లు, కృష్ణమూర్తి, నరసింహం కుమారుడు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై వెంకటేశ్వరరావు

దేశాభివృద్ధికి కృషి చేయాలి

తోటపల్లిగూడూరు :దేశాభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అదాని కృష్ణపట్నం పోర్టు సిఇఒ జిజె రావు వెల్లడించారు. గురువారం ఆదాని కృష్ణపట్నం పోర్టులో నిర్వహించిన 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్క రించి వందనం చేశారు. అదాని వరల్డ్ స్కూల్లో ప్రిన్సిపల్ సిరియాల సత్య నారా యణ జెండాను ఎగరవేశారు. పోర్టులో నిర్వహించిన వేడుకల్లో సిఒఓ రాజన్ బాబు, గణేష్ శర్మ , జి. వే ణు గోపాల్, మత్యుం జయ రామ్, వెంకటేష్ భాస్కరన్, రమేష్ బాబు ఉన్నారు.

పోలీసులకు ప్రశంసలు

తోటపల్లిగూడూరు :ఓ బాలిక మిస్సింగ్ కేసును చేధించే విషయంలో ఉత్తమ ప్రతిభ కనుబరిచిన పోలీ సులకు ఉత్తమ అవార్డులు దక్కాయి. వివరాల మేరకు స్వాతంత్ర దినోత్సవ వేడు కలను పురస్కరించుకొని ఎస్‌పి కష్ణకాంత్ తోటపల్లి గూడూరు పోలీసు స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ వి. శ్రీనివాసు (570), కానిస్టేబుళ్ళు యు.వి కష్ణ (2631), నరేష్ (2685, రైటర్)లకు కమాం డేషన్ అవార్డులు అందజేశారు.

ప్రశంసా పత్రం అందుకుంటున్న శ్రీనివాసులు

ప్రశంసా పత్రం అందజేత

ప్రజాశక్తి - లింగసముద్రం :విధి నిర్వహణలో అంకిత భావంతో పని చేస్తూ ప్రభుత్వానికి జవాబు దారిగా ఉన్నందుకు గాను లింగసముద్రం కమ్యూనిటీ హెడ్ ఆఫీసర్ గుంటుపల్లి శ్రీనివాసులుకు 78వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఆఫీసర్‌గా ఎంపిక చేశారు. గురువారం జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖా ధికారి నుంచి జిల్లా ఉత్తమ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్‌గా ప్రశంసా పత్రం అందుకున్నారు. ఆయనకు పలువరు అభినందనలు తెలిపారు.

నిందితులను శిక్షించాలి

నెల్లూరు :కలకత్తాలోవైద్యురాలిని అమా నుషంగా అత్యాచారం చేసి, హత్య చేసిన నేరస్తులను కఠినంగా శిక్షించాలని స్త్రీ విముక్తి సంఘటన, పిడిఎస్ఒ జిల్లా కమిటీలు డిమాండ్ చేశాయి. గురువారం గాంధీ బొమ్మ సెంటర్ లో స్త్రీవిముక్తి సంఘటన, పిడిఎస్ఒ సంయుక్త ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన చేపట్టాయి. రైతు కూలీ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి జి సునీత, స్త్రీవిముక్తి సంఘటన జిల్లా కార్యదర్శి పి. కొండమ్మ స్త్రీవిముక్తి సంఘటన నాయకలు ముత్తు, భానుమతి, ప్రగతిశీల ప్రజా వేదిక నాయకులు శరవణన్, పిడిఎస్ఒ నాయకులు మనోజ్, పవన్ పాల్గొన్నారు.

అమలు చేయని పథకాలకు శకటాలా ..?

నెల్లూరు : తల్లికి వందనం అంటూ ఈ ఏడాదికి ఎగనామం పెట్టిన పథకానికి స్వాతంత్ర్య దినోత్సవాన శకటం ప్రదర్శించడం విడ్డూరంగా ఉందని మాజీ మంత్రి విమర్శించారు. గురువారం ఆయన నగరంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో టిడిపి ప్రభుత్వ పాలనపై ధ్వజమెత్తారు స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో కూడా మరోసారి పవన్‌కళ్యాణ్ తన ఆజ్ఞానాన్ని చాటారని మాజీ మంత్రి ప్రస్తావించారు.

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

ఎస్‌పి కార్యాలయంలో..

నెల్లూరు : నగరంలోని కలెక్టరేట్‌లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. కలెక్టరేట్‌లోని జాతిపిత విగ్రహానికి కలెక్టర్ ఆనంద్, జాయింట్ కలెక్టర్ కార్తీక్, డిఆర్‌వో లవన్న, పలువురు అధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం 100 అడుగుల స్థూపం వద్ద జాతీయ పతాకాన్ని కలెక్టర్ ఆవిష్కరించారు. కలెక్టరు మాట్లాడుతూ జిల్లా అభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరారు. డిఆర్‌డిఎ పిడి సాంబశివారెడ్డి, డిసివో గుర్రప్ప, సమాచార పౌరసంబంధాల అధికారి కె సదారావు, కలెక్టరేట్ కార్యాలయ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

ఎస్‌పి కార్యాలయంలో.. వీరుల త్యాగ ఫలితమే స్వాతంత్ర్యమని ఎస్‌పి జి.కృష్ణకాంత్ పేర్కొన్నారు. గురు వారం 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకోని క్యాంపు కార్యాలయం, ఎస్‌పి కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. క్యాంప్ ఆఫీస్, స్పెషల్స్ బ్రాంచ్, డిపిఒ సిబ్బందికి స్వీట్స్ పంచి శుభాకాంక్షలు తెలియజేశారు.

జనసేన కార్యాలయంలో.. స్వాతంత్ర ఫలాలు ప్రజలందరికీ అందాలన్నదే జనసేన పార్టీ అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లక్ష్యమని జనసేన పార్టీ జాతీయ మీడియా అధికార ప్రతినిధి వేములపాటి అజయ్ కుమార్ అన్నారు.78వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం స్థానిక గోమతి నగర్ లోని జనసేన పార్టీ కార్యాలయంలో ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ఆయన మాట్లాడారు. జనసేన పార్టీ నాయకులు ఎన్ఆర్ఐ శశి, సుందర్ రామిరెడ్డి, గునుకుల కిషోర్,లా యర్ శ్రీ రామ్, నాగరత్నం యాదవ్, విజయలక్ష్మి, సుజయ్ బాబు, కొట్టే వెంకటేశ్వర్లు, శేఖర్ రెడ్డి, రవికుమార్, కష్ణారెడ్డి, ముని గిరేష్, కాశి, శ్రీధర్, వెంకటసుబ్బయ్య, కష్ణయ్య, హరి రెడ్డి, శివ, సురేష్, ప్రసాద్ యాదవ్, నూనె రిషికేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

వైసిపి జిల్లా కార్యాలయంలో.. నగరంలోని జిల్లా వైసిపి కార్యాలయంలో 78వ స్వతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గురువారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. వైసిపి జిల్లా అధ్యక్షులు, ఎంఎల్‌సి పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి అధ్యక్షతన జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో సిటీ సమన్వయ కర్త ఖలీల్ అహ్మద్, విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, మాజీ ఎన్‌డిసిసిబి చైర్మన్ ఆనం విజయకుమార్ రెడ్డి తదితరులు పాల్గొని జాతీయ జెండాకు గౌరవ వందనం చేశారు.

విపిఆర్ విద్య పాఠశాలలో.. స్వాతంత్ర్య పోరాట యోధుల జీవితాలను స్ఫూర్తిగా తీసుకుని విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోవూరు ఎంఎల్ఎ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పేర్కొన్నారు. గురువారం కనుపర్తిపాడులో ఉన్న వి.పి.ఆర్ విద్య పాఠశాలలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి గారికి పాఠశాల సిబ్బంది, విద్యార్థులు అపూర్వస్వాగతం పలికారు. అనంతరం పాఠశాలలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. విపిఆర్ విద్య పాఠశాల ప్రిన్సిపల్ విటి శ్రీనివాస్, విజయ్‌రెడ్డి, ముంగమూరు చైతన్య, అడపాల శ్రీధర్ రెడ్డిపాల్గొన్నారు.

వెంకటాచలం : స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్ని 'ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం'లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంస్థ సంచాలకులు ఆచార్య మాడభూషి సంపత్ కుమార్ అధ్యక్షత వహిస్తూ, స్వాతంత్ర్య దినోత్సవ ఔన్నత్యాన్ని కళ్లకు కట్టినట్లు వివరించారు.స్వర్ణభారత్ ట్రస్ట్‌లో మాజీ ఉపరాష్ట్ర పతి వెంకయ్యనాయుడు పతాకావిష్కరణ చేశారు.

నెల్లూరు సిటీ : నెల్లూరు నగరంలోని సరస్వతి నగర్ ఓవెల్ మోడ్రన్ పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ముఖ్య అతిథిగా ఓవెల్ పాఠశాలల జీ.ఎం.మహదేవ్ విచ్చేసి పతాకావిష్కరణవించారు. ఓవెల్ పాఠశాలల చైర్మన్ సి.ఎం.డి. ఆర్ వేణు,సీ.ఈ.ఓ .ఆర్. ప్రమీల, ఈ.డి. బాలు, డీ.జీ.ఎం.శ్రీనివాస్ పాల్గొ న్నారు. .చైర్మన్ ఆర్ వేణు, ప్రిన్సిపల్ ప్రభాకర్ శర్మ మాట్లాడారు. హై స్కూల్ ఇన్‌చార్జ్ సుధీర్ బాబు, ప్రైమరీ ఇన్చార్జి ఎం.రమాదేవి, ఏ.జీ.ఎం. సునీల్ ఉన్నారు.

వలేటివారిపాలెం : మండలంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి .ఎంపిడిఒ కార్యాలయం ఎంపిపి కొనుగోటి మౌనిక ,జడ్పిటిసి సభ్యురాలు ఇంటూరి భారతి జాతీయ జెండాలు ఎగురశారు అంతేకకుండా తాసిల్దార్ కార్యాల యంలో తహసీల్దార్ అబ్దుల్ అమీర్ పోలీస్ స్టేషన్లో ఎస్ఐ బాల మహేంద్ర నాయక్ జెండాలు ఎగురవేశారు. టిడిపి కార్యాలయంలో మండల టిడిపి అధ్యక్షుడు మాదాల లక్ష్మీ నరసింహం జెండా ఎగురవేశారు.

లింగసముద్రం అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లోని ప్రభుత్వ పాఠశాలలోనూ జండా వందనం చేశారు. ఎంపిడిఒ కార్యాలయం, తహశీల్దార్ కార్యాలయంలోఎంపీపీ పెన్నా కష్ణయ్య జెండా ఆవిష్కరించారు. పోలీస్ స్టేషన్లో ఎస్ఐ బాజీ బాబు, గాంధీ బొమ్మ సెంటర్లో ప్రధానోపాధ్యాయులు ఉమ్మడిశెట్టి మాధవరావు జెండాను ఆవిష్కరించారు. పెద్దపవని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి పరీక్షల్లో తొలి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు గ్రామ టిడిపి అధ్యక్షులు గొర్రెపాటి సాంబయ్య బహుమతులని అందజేశారు.ఇన్‌ఛార్జి తాసిల్దార్ టి ప్రసాద్, ఎంపీడీవో కట్టా శ్రీనివాసులు, మాజీ ఎంపీపీ పూరిమిట్ల బాలకోటయ్య, టిడిపి నాయకులు గాలంకి ప్రసాద్, రాజారపు మాలకొండయ్య వేడుకల్లో పాల్గొన్నారు.

గుడ్లూరు : మండలంలో ప్రభుత్వ కార్యాలయాల్లో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. ఎంపీడీవో వై వెంకటేశ్వర్లు, ఎంఈఓ గోవర్ధన్ ,తాసిల్దార్ జి స్వర్ణ విధ్యుత్ కార్యాలయంలో ఏఈ శ్రీనివాసులు ,ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు సచివాలయ కేంద్రాల్లో గ్రామ కార్యదర్శులు సర్పంచులు జెండా ఎగరవేసి మిఠాయిలు పంచారు. గుడ్లూరు మండలం చేవూరు సచివాలయం కేంద్రం దగ్గర గ్రామ సర్పంచ్ శెట్టిపల్లి వెంకటేశ్వర్లు సిపిఎం నాయకులు నూతలపాటి వెంకటేశ్వర్లు మాజీ ఎంపీపీ సభ్యులు పొట్టేళ్ల మురళి కార్యాలయం సిబ్బంది జెండా ఎగరవేసి మిఠాయిలు పంచారు.

ఉలవపాడు: స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా శ్రీ సాయి పాఠశాలలో గురువారం నాడు వేడుకలు ఘనంగా జరుపుకున్నారు సందర్భంగా ఈ కార్యక్రమంలో శ్రీ సాయి పాఠశాల కరస్పాండెంట్ కేశవ వెంకట శేషమ్మ పాల్గొని మాట్లాడారు. ఉలవపాడు ఎస్ఐ పాదిరెడ్డి ఉత్తమ ఎస్ఐగా ప్రశంసా పత్రం అందుకున్నారు.

కందుకూరు : పెద్ద బజార్లో జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహం వద్ద శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయం మాజీ ప్రెసిడెంట్ కొత్త వెంకటేశ్వర్లు చేతుల మీదుగా జెండా వందనం కార్యక్రమం జరిగింది. గాంధీ, పొట్టి శ్రీరాములు విగ్రహమునకు పూలమాల వేసినివాళులర్పించారు. నల్లమల్లి వెంకటేశ్వర్లు , పబ్బిశెట్టి వరదరాజ, తుమ్మపూడి వెంకట సుబ్బయ్య,చీదేళ్ళ శ్రీనివాసులు, నీలిశెట్టి నాగేశ్వరావు పాల్గొన్నారు. టిడిపి కార్యాలయంలో జాతీయ జెండాను ఎంఎల్ఎ ఇంటూరి ఎగురవేశారు. పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య, పార్టీ నాయకులు చదలవాడ కొండయ్య, చిలకపాటి మధు, ముచ్చు శ్రీను పాల్గొన్నారు.

బి.ఆర్.ఆక్స్ ఫర్డ్ స్కూల్లో : బిఆర్ ఆక్స్ ఫర్డ్ స్కూల్లో ఎమ్మెల్యే నాగేశ్వరరావు జాతీయ జెండాని ఆవిష్క రించి, విద్యార్థులకు సందేశం ఇచ్చారు.స్కూల్ డైరెక్టర్లు బండి వెంకటేశ్వర్లు,బాలభాస్కర్, జూని యర్ కాలేజీ ప్రిన్సిపల్ నరేంద్ర పాల్గొన్నారు.



వలేటివారిపాలెంలో..

మున్సిపల్ కార్యాలయంలో.. మున్సిపల్ కార్యాలయం వద్ద జాతీయ జెండా ఆవిష్కరణలో ఎమ్మెల్యే నాగేశ్వరరావు పాల్గొని జెండా ఎగురవేశారు. మున్సిపల్ కమిషనర్ కేవీ కష్ణారెడ్డి పాల్గొన్నారు.ఏరియా వైద్యశాలలో జాతీయ జెండాను ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆవిష్కరించారు. వైద్యశాలకు నాలుగు వీల్ చైర్లు అందజేసిన నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు పొడపాటి మహేష్ ను ఎమ్మెల్యే సత్కరించి అభినందించారు.

ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో...పట్టణంలోని ప్రభుత్వ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలల్లో జాతీయ జెండాను ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఎగురవేశారు. మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు.స్వాతంత్రం కోసం పోరాడిన మహనీయులను ప్రతి ఒక్కరూ గుర్తు చేసుకుని, వారి అడుగుజాడల్లో నడవాలని విద్యార్థులకు ఎమ్మెల్యే సూచించారు. కందుకూరు సిద్ధార్థ ఉన్నత పాఠశాల లో 78 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా పాఠశాల కరస్పాండెంట్ జి.రామారావు జెండా ఆవిష్కరించారు.

కందుకూరు జిల్లాపరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 78వ స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ముఖ్యఅతిథిగా స్థానిక శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు, పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరావు,కమిటి చైర్మన్. నాగలక్ష్మి,ప్రధానోపాధ్యాయులు నరసింహమూర్తి, సీనియర్ ఉపాధ్యాయులు. రమణయ్య, స్టాఫ్ సెక్రటరి తల్లపనేని శ్రీనివాసరావు ,ఉపాధ్యాయ సిబ్బంది,కమిటి సభ్యులు పాల్గొన్నారు

'ప్రకాశం'లో : కాంపస్ రిక్రూట్ మెంట్ ట్రైనింగ్ (సిఆర్‌టి) పై ప్రత్యేక దష్టి సారించిన ఫలితంగా ఉద్యోగ నియామకాలు పెరిగిన విషయాన్ని విద్యార్థులు గమనించాలని ప్రకాశం ఇం/తీనీరింగ్ కాలేజీ కరస్పాండెంట్ కంచర్ల రామయ్య పేర్కొన్నారు. స్వాతంత్ర దినోత్సవం వేడుకల్లో భాగంగా జాతీయ పతాక ఆవిష్కరణ తర్వాత ఆయన విద్యార్థు లనుద్దేశించి ప్రసంగించారు. కార్పొరేట్ కంపెనీలో ఉద్యోగం వదిలి ప్రకాశం లో టెక్నికల్ డైరెక్టరుగా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ కె.విజయ్ శ్రీనివాస్ ప్రణాళికలు దిగ్విజ యమవుతు న్నాయనేందుకు తార్కాణంగా ప్లేస్ మెంట్స్ వద్ధిగా రామయ్య అభివర్ణించారు. జాతీయస్థాయి కాంప్ లలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఆరుగురు,వార్షిక శిక్షణలో ప్రతిభ కనబరిచిన జూనియర్ కాడెట్స్ కు 45 మంది బ్యాడ్జీలు, ప్రశంసా పత్రాలను ప్రిన్సిపాల్ డాక్టర్ రవికుమార్, కరస్పాండెంట్ కంచర్ల రామయ్య, టెక్నికల్ డైరెక్టర్ డాక్టర్ కే.విజయ్ శ్రీనివాస్ లు అంద జేశారు. తొలుత యన్.సి.సి కాడెట్స్, ప్రకాశం యన్.సి.సి నిర్వహ కుడు యస్.యన్. మీరావలి, నేతత్వంలో కరస్పాండెంట్ కంచర్ల రామయ్య గార్డెన్లో మొక్కలు నాటారు.

టిఆర్ఆర్‌లో..కందుకూరు టి ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జాతీయ పతాకాన్ని ఎగరవేసిన కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ ఏడుకొండలు నరేంద్ర విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. కళాశాల అధ్యాపకులు డాక్టర్ కే సుజాత, డాక్టర్ కె.వి పద్మావతి, కే శ్రీనివాసులు, డాక్టర్ పి రాజగోపాల్, డాక్టర్ డి రామాం జనేయులు, నరేష్ రాజా ఉన్నారు.

ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాలలో..

కందుకూరు టిడిపి కార్యాలయంలో..

గుడ్లూరులో..

లింగసముద్రంలో..

స్వాతంత్ర్య ఫలాలు అందరికీ సమానంగా అందాలి : సిపిఎం

ప్రజాశక్తి-నెల్లూరు : 78వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా రూరల్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్ల పరిధిలో జాతీయ జెండాను ఎగురవేసి జాతీయ ఉద్యమంలో ప్రాణ త్యాగం చేసిన అమరవీరులకు జోహార్లు అర్పించారు. గురువారం రూరల్ సిపిఎం కార్యాలయంలో రూరల్ కమిటీ సభ్యురాలు ఎస్‌కె శంషాద్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు , రూరల్ కార్యదర్శి బత్తల కష్ణయ్యమాట్లాడారు. భారతదేశ స్వాతంత్రం సిద్ధించి 77 వసంతాలు పూర్తి చేసుకొని 78వ సంవత్సరంలోకి అడుగిడిగిందన్నారు. 200 సంవత్సరాలు దేశాన్ని పాలించి బ్రిటిష్ వారు దేశ సంపద అంతా దోచుకుని పోయారని, లక్షల మంది బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాడి అమరులైనారన్నారు, భగత్ సింగ్, రాజగురు, సుఖదేవ్ ,అల్లూరి సీతారామరాజు ,సుభాష్ చంద్రబోస్ ,పుచ్చలపల్లి సుందరయ్య, మహాత్మా గాంధీ లాంటి వారందరో తమ ప్రాణా లకు చేయకుండా పోరాడి అమరులయ్యారన్నారు.

మూడమైల్ ఒకటి రెండు డివిజన్ సెంటర్ లో రిటైర్డ్ జడ్జి శ్రీ సంజీవయ్య చేత జాతీయ జెండా ఆవిష్కరణ చేయించారు. 29వ డివిజన్ గాంధీనగర్ సిపిఎం కార్యాలయం వద్ద సిపిఎం సీనియర్ నాయకులు కె.నర్సారెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. 31 డివిజన్ పరిధిలోని వైఎస్ఆర్ నగర్ సెంటర్లో ఐద్వా నాయకురాలు రత్నమ్మ జాతీయ జెండా ఆవిష్కరించారు. 32 వ డివిజన్ డైకాస్ రోడ్ సెంటర్లో సిపిఎం సీనియర్ నాయకులు సిహెచ్ రమణయ్య మువన్నేల జెండాను ఆవిష్కరించారు. 33 వ డివిజన్ పద్మావతి సెంటర్లో,37 సెంటర్లలో రూరల్ కార్యదర్శి బత్తల కష్ణయ్య జెండాను ఆవిష్కరిం చారు. 17వ డివిజన్ అపోలో సెంటర్ లో జక్కా వెంకయ్య భవనం దగ్గర మోషే జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. బుజబుజ నెల్లూరు సెంటర్‌లో రూరల్ కార్యదర్శివర్గ సభ్యులు కొండ ప్రసాద్ ,26వ డివిజన్ డ్రైవర్స్ కాలనీ స్కూల్ నందు ఐద్వా నాయకులు ఎస్‌కె పర్వీన్ జెండాను ఆవిష్కరించి, స్కూల్ టీచర్లను సన్మానించారు. 21వ డివిజన్ ఉమ్మారెడ్డి గుంట సెంటర్లో సిపిఎం శాఖ కార్యదర్శి ఏ. శ్రీనివాసులు జెండాలు ఆవిష్కరించారు.

సిపిఎం రూరల్ కార్యాలయంలో..

సిఎం, డిప్యూటీ సిఎం చిత్రపటాలు అందజేత

ప్రజాశక్తి-మర్రిపాడు:మండలంలోని డిసిపల్లి సచివాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి, డిప్యూటీ ముఖ్యమంత్రిపవన్ కళ్యాణ్, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి చిత్రపటాలను కూటమి నాయకులు సచివాలయ సిబ్బందికి అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు భూమిరెడ్డి నారాయణరెడ్డి, దామ సుబ్బారావు, గోపిరెడ్డి చిన్న వెంగళ రెడ్డి,రాచాల పెంచలయ్య గొల్లప్రోలు శ్రీనివాసులురెడ్డి, అశోక్ రెడ్డి బిజెపి మండల జనరల్ సెక్రటరీ సద్దా రమేష్ రెడ్డి జనసేన మండల్ ఉపాధ్యక్షుడు పసుపులేటి హజరత్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

అట్టహాసంగా ఐకానిక్ సెల్ఫీ పాయింట్ ప్రారంభం

ప్రజాశక్తి-కావలి :వేల మంది విద్యార్థుల నడుమ 100 అడుగుల జాతీయ జెండాను కావలి ఎంఎల్ఎ కావ్యక్రిష్ణా రెడ్డి ఆధ్వర్యంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గురువారం కావలి తహశీల్దారు కార్యాలయం సెంటర్ లో 5 గురు మానసిక వికలాంగులచేత ఘనంగా ఆవిష్కరింపజేశారు.“ఐ లవ్ కావలి” పేరుతో సెల్ఫీ ఐకానిక్ పాయింట్, జాతీయ మహనీయులు, కావలిలో ఇప్పటివరకు పనిచేసిన ఎమ్మెల్యేల చిత్రపటాలతో గ్యాలరీ ఏర్పాటుచేశారు.ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి సొంత నిధులతో ఈ కార్య క్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిడిపిజాతీయ ప్రధానకార్యదర్శి బీద రవిచంద్ర యాదవ్ పాల్గొన్నారు. ”ఐ లవ్ కావలి” పేరుతో సెల్ఫీ ఐకానిక్ పాయింట్ ,కావలికి ప్రాతినిధ్యం వహించిన మహ నీయుల, కావలి ప్రతిష్ఠ ను ఇనుమడింపచేసిన గొప్ప వ్యక్తుల చిత్రాలతో రూపొందిన ఐకానిక్ వేదిక భావి తరాలకు చిరస్మరణీయమన్నారు. ఈ సందర్భంగా జనసేన కావలి నియోజకవర్గ ఇన్‌ఛార్జి అళహరి సుధాకర్,కందుకూరి వెంకట సత్యనారాయణ, భరత్ కుమార్, టీడీపీ రాష్ట్రకార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

రిటైర్డ్ ఉపాధ్యాయుడి ఔదార్యం

ప్రజాశక్తి-వరికుంటపాడు :రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యయ అవార్డు గ్రహిత రిటైర్డ్ సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు నెట్టూరి లక్ష్మణ రావు మండలంలోని విరువూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 2023-2024 సంవత్సరంలో పదవ తరగతి ప్రథమ స్థానంలో ఉత్తీర్ణత సాధించిన జి శేషాద్రి కి 5వేల రూపాయలు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమాదేవి మాట్లాడుతూ 2016సంవత్సరం నుంచి ప్రతి సంవత్సరం పదవతరగతి లో ప్రథమ స్థానం పొందిన విద్యార్థి, విద్యార్థినులకు ఆర్థిక సాయన్ని అందించే వారన్నారు.అంతే కాకుండా ఎన్ఎంఎంఎస్ స్కాలర్షిప్ సాధించిన విద్యార్థులకు ఆర్థిక సాయం, పేద విద్యార్థులకు ఉన్నత చదువులకు ఆర్థిక సాయన్ని అందించా వారన్నారు. పాఠశాల అభివృద్ధికి ఎంత గానో అయన కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.

ప్రశంసాపత్రం అందజేత

ప్రజాశక్తి- కావలి:78వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా కావలి పట్టణానికి చెందిన ఆపద్బాంధవ సేవా ట్రస్ట్ చైర్మన్ దామ మధుసూదన రావు కు తాము చేస్తున్నసేవలు గుర్తించి నెహ్రూ యువకేంద్రం ఆఫీసర్ మహేంద రెడ్డిఆధ్వర్యం లో విక్రమ సింహపురి కాలేజీ రిజిస్ట్రార్ డాక్టర్ సునీత చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకోవడం జరిగింది. ఈకార్యక్రమంలో గో ఏంజివో కన్వీనర్ సహదేవ, విక్రమ సింహపురి డాక్టర్స్ పాల్గొన్నారు.

కావలిలో

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించినందుకు గాను ఆత్మకూరు ఆర్డీఓ కురబ మధులత రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ చేతుల మీదుగా విశిష్ట సేవా పురస్కారం అందుకున్నారు. నెల్లూరు పేరెడ్ గ్రౌండ్స్ లో జరిగిన 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ఆమె అవార్డును అందుకున్నారు. అవార్డు తమ బాధ్యతను మరింత పెంచిందని, ప్రజలకు మరిన్ని సేవలు అందిస్తామని ఆర్డీఓ పేర్కొన్నారు.

ఆత్మకూరులో

మాట్లాడుతున్న ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి

రాష్ట్రాభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం

ప్రజాశక్తి-కోవూరు:ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నప్పటికీ రాష్ట్రాభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యమని ఎంపి వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి అన్నారు. లేగుంటపాడు గ్రామంలో గురువారం ఆయన ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డితో కలిసి వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ట్రైసైకిళ్ళను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ సహకారంతో చంద్రబాబు నాయుడు సమస్యలన్నింటినీ అధిగమించి అభివృద్ధిపరుస్తారని వివరించారు. తమ సంస్థ నెల్లూరు పార్లమెంటు, కోవూరు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని వికలాంగులందరికీ ట్రైసైకిళ్లను ఉచితంగా పంపిణీ చేస్తుందన్నారు. సైకిళ్ల మరమ్మతులను కూడా సొంత నిధులతోనే చేపడుతామన్నారు. ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ వీపీఆర్ పౌండేషన్ ద్వారా సామాజిక సేవా కార్యక్రమాల్ని చేపడుతున్నట్లు వివరించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు జెట్టి రాజగోపాలరెడ్డి, ఇంతా మల్లారెడ్డి, ఎంపీటీసీ యద్దలపూడి నాగరాజు, జీవీ నాగరాజు మాజీ ఎంపీటీసీ తిరుమురు రవీంద్ర రెడ్డి, ఎస్‌కె సందని బాషా, వట్టూరు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

భూఅక్రమణతో ఇరువురి మధ్య వివాదం

ప్రజాశక్తి-వరికుంటపాడు :మండలంలోని ధర్మవరంలో ప్రభుత్వ భూమిని వైసిపీ, టిడిపి ఇరు పార్టీల నాయకులు భూమిని ఆక్రమించి దున్నకాలు మొదలు పెట్టారు. ఒక గ్రూపు ట్రాక్టర్ల తో పొలాన్ని దున్నుతుండగా మరొక గ్రూపు అక్కడికి చేరుకుని ఇరువురు ఘర్షణకు దిగారు. ఘర్షణ కాస్త ముదిరి 9మందికి తీవ్ర గాయాలయ్యాయి. హుటా హుటిన సమాచారం అందుకున్న ఎస్ఐ తిరపతయ్య తన సిబ్బంది తో కలిసి సంఘటన స్థలానికి చేరుకొని ఇరువురిని చెదరగొట్టారు. గాయపడిన వ్యక్తులను ఉదయగిరి, పామూరు ప్రభుత్వ వైద్యాశాలకు తరలించారు.

గౌరవ వందనం స్వీకరిస్తున్న ఎంఎల్ఎ

ప్రతి ఒక్కరికీ అభివృద్ధి ఫలాలు అందిస్తాం

ప్రజాశక్తి-కోవూరు :స్వాతంత్ర్య పోరాట యోధుల స్ఫూర్తితో అవినీతి రహిత, వివాద రహిత కోవూరు లక్ష్య సాధనలో ప్రజలు, అధికారులు, నాయకులు భాగస్వాములు కావాలని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కోరారు. గురువారం కోవూరు మండల కార్యాలయ ప్రాంగణంలో జరిగిన 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో ఆమె విశిష్ట అతిథిగా పాల్గొన్నారు. ముందుగా ప్రాంగణానికి చేరుకున్న ఎమ్మెల్యే కి విద్యార్థులు , అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు భారీ త్రివర్ణ పతాకంతో స్వాగతం పలికారు. కోవూరు మండల కార్యాలయ ప్రాంగణంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి పోలీసుల గౌరవ వందనం అందుకున్నారు. అనంతరం కోవూరు నియోజకవర్గవ్యాప్తంగా వివిధ పాఠశాలల నుంచి హాజరైన విద్యార్థులు దేశభక్తి గీతాలు ఆలపించారు. స్వాతంత్ర్య సంగ్రామ నేపథ్యంలో చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి.. మహనీయుల పోరాటం, త్యాగాల ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న స్వాతంత్ర్యమని అన్నారు. పాడి పంటలకు, సహజ వనరులకు నిలయమైన కోవూరు నియోజకవర్గంలో ప్రతి వ్యక్తికి కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలన్నదే తన లక్ష్యమన్నారు.ూడు బీచ్, రామతీర్థాన్ని పర్యాటక ఆధ్యాత్మిక ప్రాంతాలుగా తీర్చిదిద్దుతామన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో కోవూరు, బుచ్చి, విడవలూరు, కొడవలూరు, ఇందుకూరు పేట మండలాలకు చెందిన తహశీల్దారులు నిత్యానంద బాబా, వెంకటేశ్వర్లు, పెంచలయ్య, స్ఫూర్తి, కష్ణప్రసాద్, టిడిపి మండల నాయకులు ఇంతా మల్లారెడ్డి, జెట్టి రాజ గోపాల్ రెడ్డి, ఎంపీటీసీ యద్దల పూడి నాగరాజు, ఎంపిపి పార్వతి జెడ్‌పిటిసి కవరిగిరి శ్రీలత, నాటకరాణి వెంకట్, జనసేన, బీజేపీ మండల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

అప్పుల ఊబిలో బొప్పాయి రైతులు..

..ప్రతికూల వాతావరణ ప్రభావంతో తగ్గిన దిగుబడి..
..పెట్టుబడులు రాక తప్పని కష్టాలు....

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని పడమటినాయుడుపల్లి, పొంగూరు, మర్రిపాడు, నూతలచుంచు లూరు గ్రామాలలో తక్కువ నీటితో పండే బొప్పాయి పంటను రైతులు ఎంచుకున్నారు. మండలంలో సుమారు ఐదు వందల ఎకరాల్లో ఈ పంటను సాగుచేశారు. నాణ్యమైన మొక్కలు కొనుగోలు దగ్గర నుండి పెట్టుబడుల రూపంలో ఎకరానికి రూ1.50 లక్షల వరకు పెట్టుబడి పెట్టారు. కాపునకు వచ్చే దశలోవర్షాలు లేక అధిక గాలులు వీయడంతో పూత పిందె రాలిపోయాయి.రైతులు ఖరీదైన మందులు పిచికారి చేశారు . దీని ఫలితంగా ఎకరానికి 30 నుండి 40 టన్నుల దిగుబడి రావాల్సి ఉండగా కేవలం మూడు నుండి నాలుగు టన్నుల దిగుబడి వచ్చింది.దిగుబడి తగ్గి ధరలు క్షీణించాయి .. బొప్పాయి పంటఅధికంగా వస్తే ధర ఉండకపోవడం, పంట దిగుబడి తగ్గినప్పుడు ధర ఉండడంతో రైతులు అప్పుల బాధ నుండి కోలుకో లేక పోతున్నారు. గత సంవత్సరం ముందు టన్నుబొప్పాయి కాయలురూ45 వేల రూపాయలు ధర పలికింది. ఈ ఏడాది అనుకున్నంత ధరలు లేవు.వర్షాలలేకప్రతికూలవాతావరణం తో కాసిన కాయలు సైజు పెరగకముందే కిందరాలిపోతున్నాయి. రాలిన బొప్పాయి కాయలను తక్కువ ధరలకు కొనుగోలు చేశారు. దీంతో పెట్టిన పెట్టుబడులు కూడా రాలేదని రైతులు వాపోతున్నారు. బొప్పాయి పంట వచ్చిన తర్వాత వ్యాపారులు దళారులు ఒకటి కావడం వల్ల రైతుల వద్ద తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారు. గిట్టుబాటు ధరలు లేక ప్రతేడాది రైతులు అప్పుల్లో కూరుకు పోతున్నారు. ఈ ఏడాది పంట దిగుబడి తక్కువగా ఉన్న అనుగుణంగా ధర పెరగాలి కానీ పతనమైంది. ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన వ్యాపారస్తులు దళారులు కుమ్మక్కై ధరలు తగ్గించడంతో రైతులు నష్టపోతున్నారు. వీరిపై అధికారులు దష్టి సారించడం లేదని రైతుల ఆరోపణ.తుఫాను కు దెబ్బ తిన్న ఇప్పటికీ ప్రభుత్వం నుండి ఎటువంటి పరిహారంఅందలేదని వాపోతున్నారు.దీనివల్ల చేసేది లేక రైతులు ఆత్మహత్యలే శరణ్యం అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.బొప్పాయి కి గిట్టుబాటు ధర కల్పించాలి.దీనితో మరల సంవత్సరం వ్యవసాయం చేయాలంటే భయపడుతున్నారు. ప్రభుత్వం ఉద్యాన పంటలకు రుణాలు ఇస్తామని చెబుతున్నా రైతులకు ఎటువంటి ప్రోత్సాహకాలు అందలేదు. కనుక ప్రభుత్వం రైతులకు రుణాలు అందజేసి ఆదుకోవాలని కోరారు.

పలుచోట్ల స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

కావలి మున్సిపల్ కార్యాలయంలో ఎంఎల్ఎ కావ్యకృష్ణారెడ్డి

నెల్లూరు సంఘమిత్ర స్కూల్లో మాట్లాడుతున్న కరస్పాండెంట్ రవీంద్రారెడ్డి

వరికుంటపాడులో

అనంతసాగరంలో

మర్రిపాడులో

ఆత్మకూరు ఆర్‌డిఒ మధులత

డాక్టర్ జెట్ట శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో

బిట్రగుంలో

నెల్లూరు సంఘమిత్ర స్కూల్లో

ఇందుకూరుపేటలో

జలదంకిలో

కావలిలో ఐకాన్ ప్రారంభిస్తున్న దృశ్యం

ఉదయగిరిలో

బుచ్చిరెడ్డిపాలెంలో

కలిగిరిలో

సంఘం మిత్ర స్కూల్లో

ప్రజాశక్తి-నెల్లూరు

సంఘమిత్ర స్కూల్ కరస్పాండెంట్ కోడూరు రవీంద్రారెడ్డి గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా స్కూల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహనీయుల త్యాగాలను గుర్తు చేశారు. వారి పోరాటం, త్యాగాల ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న స్వాతంత్ర్యమని అన్నారు. భారతదేశ విశిష్టతను ప్రతి ఒక్కరూ నెమరు వేసుకోవాలని తెలిపారు.జెండాలోని రంగుల విశిష్టత, అశోకచక్రం ప్రాధాన్యతలను వివరించారు అనంతరం పాఠశాలలో మిఠాయిలు పంచి పెట్టారు.ప్రిన్సిపల్ సుచిత్ర, వైఎస్ ప్రిన్సిపల్ శరవణ, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మహిత, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కావలి ఆర్‌డిఒ కార్యాలయంలో

ప్రజాశక్తి-కావలి

కావలి ఆర్‌డిఒ కార్యాలయంలో గురువారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న కావలి ఎంఎల్ఎ దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి జాతీయజెండాను ఆవిష్కరించారు. గౌరవవందనం స్వీకరించారు.. ఆర్డీవో వికె శీనా నాయక్ డివిజన్ లోని ప్రగతిని తెలియజేశారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ భారతదేశ విశిష్టతను ప్రతి ఒక్కరూ నెమరు వేసుకోవాలని తెలిపారు.. జెండాలోని రంగుల విశిష్టత, అశోకచక్రం ప్రాధాన్యత లను వివరించారు.ఉత్తమ సేవలు అందించిన పలువురికి ఎమ్మెల్యే ప్రశంసా పత్రాలు అందజేశారు.కార్యక్రమంలో కావలి ఆర్‌డిఒ వికె శీనానాయక్, డిఎస్‌పి వెంకట రమణ, కార్యాలయ సిబ్బంది, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయంలో

ప్రజాశక్తి-కావలి

స్థానిక మున్సిపల్ కార్యాలయంలోజరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎమ్మెల్యే హోదాలో మొదటి సారి మున్సిపల్ కార్యాలయంలో జెండా ఎగురవేయడం చాలా ఆనందంగా ఉందన్నారు.ప్రతి ఒక్కరూ దేశభక్తిని అలవరచుకోవాలన్నారు.సేవ చేస్తూ కావలి అభివృద్ధిలో భాగస్వాములవుదామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జి. శ్రావణ్ కుమార్, డీఈ సాయి రామ్, మున్సిపల్ సిబ్బంది, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అలేఖ్య, గుండ్లపల్లి భరత్ కుమార్ యాదవ్, స్థానిక వార్డు నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కలిగిరి

మండలంలో గురువారం ఘనంగా 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ ఏ బాలకిషోర్ జెండాను ఆవిష్కరించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ మెట్టుకూరి శిరీష రెడ్డి మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు పోలీస్ స్టేషన్లో ఎస్సై సంతోష్ రెడ్డి సీఐ వెంకటనారాయణ కలిసి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి సెల్యూట్ చేశారు.

ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో

కావలి పట్టణంలోని ప్రభుత్వ ఏరియా వైద్యశాల లో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి పాల్గొని జాతీయజెండానుఆవిష్కరించారు. కొంతమంది డాక్టర్లు వేడుక లకు డుమ్మా కొట్టడం పట్ల ఆయన అసహనం వ్యక్తం చేశారు.

రెడ్ క్రాస్ ప్రాంగణంలో

78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా, కావలి రెడ్ క్రాస్ అధ్యక్షులు, ఆర్డీఓ వి.కె. శీనా నాయక్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. డిఎస్‌పి ఎంవి రమణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

సిబిఎస్‌సి పాఠశాలలో

పాఠశాల విద్యా కమిటీ ఆధ్వర్యంలో కావలి వెంగళరావు నగర్ మున్సిపల్ సిబిఎస్ సి ఉన్నత పాఠశాలలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకులు ఘనంగా జరిగాయి. ఏగూరు చంద్రశేఖర్, విశ్రాంతి ప్రధానోపాధ్యాయులు కె.రమణారెడ్డి పాల్గొన్నారు.

పెన్షనర్స్ భవన్ లో

78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో జాతీయ పతాకావిష్కరణ జరిగింది.అధ్యక్షుడు ఆకుల రమణయ్య పతాకాన్ని ఆవిష్కరించారు.

నలంద స్కూల్‌లో

కావలిలోని గొల్లమూడివారి వీదిలో ఉన్న నలంద ఒలింపియాడ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో 78 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఎంతో ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో టి.డి.పి రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విట్స్ కళాశాలలో

స్థానిక విట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ దొడ్ల విద్యాధర్ రెడ్డి, అకాడమిక్ చైర్మన్ ప్రత్యుష రెడ్డి, ప్రిన్సిపల్ శేషయ్య.ఎన్. ఎస్. ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్ మధుకర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సంయుక్త నృత్య కళా నిలయం ఆధ్వర్యంలో

ప్రజాశక్తి- కావలి.

కావలి పట్టణం వాయినందన ప్రెస్ రోడ్ లో ఉన్న శ్రీనివాసం కళ్యాణ మంటపంలో గురువారం సంయుక్త నృత్య కళా నిలయం నాట్య గురువు గంగపట్నం లిఖిత, సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకను ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కావలి శాసన సభ్యులు దగుమాటి. వెంకట క్రిష్ణారెడ్డి, అతిధులుగా డాక్టర్ బి సతీష్ , రోహిణి ఆక్వా నేత, రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షులు వేలూరు జయచంద్ర నాయుడు, డాక్టర్లు పి శ్రీధర్, పి శివ ప్రసాద్, చీదెళ్ళ.రవికాంత్, గంధం ప్రసన్నాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.కావలి పట్టణంలోని అనేక పాఠశాలల విద్యార్థులు పాల్గొని దేశ భక్తి గీతాలకు చేసిన నృత్య ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.కార్యక్రమంలో ప్రత్యేకంగా ప్రదర్శించబడిన మాతృ ఘోష సందేశాత్మక నృత్య ప్రదర్శన ఎంతో అద్భుతంగా ఉందని,పాత్రలను రక్తి కట్టించారని, పిల్లలందరూ చేసిన నటన చూపరులను కంటతడి పెట్టించే విధంగా ఉందని తెలిపారు. గంగపట్నం లిఖితను అభినంచి సన్మానించారు.

ప్రజాశక్తి-ఉదయగిరి

ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయం పాఠశాలలో ఘనంగా 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు అన్ని శాఖల అధికాం ులు సిబ్బంది ఘనంగా నిర్వహించారు. గురువారం మండల పరిధిలోని సివిల్ కోర్టు జడ్జి అంజయ్య, తహశీల్దార్ సుభద్ర, సిఐ గిరిబాబు, సబ్ రిజిస్టర్, సబ్ ట్రెజరీ అటవీ శాఖ అధికారి ఉమామహేశ్వర్ రెడ్డి మండల అభివద్ధి అధికారి డి.ఈశ్వరమ్మ ఎంపీపీ మూలె. పద్మజా వినయ్ రెడ్డి విద్యాశాఖ అధికారి తోట శ్రీనివాసులు కొండాయపాలెం సర్పంచ్ సత్తెనపల్లి వరలక్ష్మి శ్రీరాములు జెండాలు ఎగురవేశారు.

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

మండలంలోని నరసాపురంలోని మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాటశాలలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రామశేషమ్మ ఉపాధ్యాయురాలు మాధవిలత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాటశాల కమిటీ చైర్మెన్ సనుమూరు సురేఖ విచ్చేసి జాతీయ జండాను ఆవిష్కరించారు.

ప్రజాశక్తి-అల్లూరు

మండలంలోని తహశీల్దార్, మండల ప్రజా పరిషత్, మండల విద్యాశాఖాధికారి కార్యాలయం, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, నగర పంచాయతీ కార్యాలయాలతోపాటు అన్ని సచివాలయాలలోనూ భారత 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరిగాయి. అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా, దేశభక్తి గేయాలతో ఘనంగా జాతీయ జెండాను ఎగురవేసి అందరికీ స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

ప్రజాశక్తి-బిట్రగుంట

బోగోలు మండల కార్యాలయంలో తహశీల్దార్ సురేష్ బాబు, ఎంపిడిఒ కార్యాలయం ఎంపిడిఒ సుబ్బారావు జెండాలను ఎగురవేశారు. మండల అధ్యక్షురాలు మేకల సుజాత, బిట్రగుంట పోలీస్ స్టేషన్ ఎస్,ఐ ,బొజ్జ, బోగోలు పంచాయతీ కార్యాలయం సర్పంచ్ పి అనిత, మాజీఎంపీటీసీ చిలకపాటి వెంకటేశ్వర్లు ఎస్.ఆర్.కె పాఠశాల కరస్పాండెంట్ హరిబాబు, ఎం కె, ఎస్ పాఠశాల కరస్పాండెంట్ మనోహర్ నాయుడు, పంచాయతీ కార్యాలయాలలో అధికారిక కార్యాలయాల్లో ఘనంగా వేడుకలను నిర్వహించారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నియోజకవర్గ కేంద్రమైన ఆత్మకూరులోని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, పార్టీ కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించారు. ఆత్మకూరు తహశీల్దారు కార్యాలయ ఆవరణలో ఆర్డీఓ మధులత జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేశారు.

ఆత్మకూరు డిఎస్‌పి కార్యాలయంలో

డిఎస్పీ వేణుగోపాల్ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా చిన్నారులకు స్వీట్లు పంచిపెట్టారు.ఈ సందర్భంగా జాతీయ పతాకానికి గౌరవ వందనం చేశారు. ఆత్మకూరు సిఐ గంగాధర్ రావు, ఎస్సై ముత్యాలరావు, సిబ్బంది ఉన్నారు.

ఆత్మకూరు మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో

మండల పరిషత్ అధ్యక్షుడు కేతా వేణుగోపాల్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈకార్యక్రమంలో ఎంపీడీఓ ఐజాక్ ప్రవీణ్, ఎంఈఓ నజీర్, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది,బాలికోన్నతపాఠశాల విద్యార్థినుల పాల్గొన్నారు.

ఆత్మకూరు మున్సిపల్ కార్యాలయంలో

చైర్ పర్సన్ వెంకటరమణమ్మ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పట్టణ అధ్యక్షులు తుమ్మల చంద్ర రెడ్డి, వైస్ చైర్మన్ షేక్ సర్దార్, వార్డు కౌన్సిలర్లు సూరా భాస్కర్ రెడ్డి, షేక్ గౌస్ బాషా, కొప్పోలు రమాదేవి, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ మహిళా కార్యదర్శి పులిమి శైలజా రెడ్డి, మాజీ కౌన్సిలర్ ఖాదర్ బాషా, పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఆత్మకూరు ఇరిగేషన్ కార్యాలయంలో

ఇరిగేషన్ కార్యాలయంలో ఈఈ వెంకటేశ్వరరావు కార్యాలయ ఆవరణలో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు, సిబ్బందితో కలసి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

విద్యార్థులకు నగదు ప్రోత్సాహం

మండలంలోని మురగళ్ల జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాలలో గత విద్యా సంవత్సరంలో 10వ తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన 12 మంది విద్యార్థులకు పాఠశాల జీవశాస్త్ర ఉపాధ్యాయుని మేకల ప్రభావతి స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని రూ. 2వేల వంతున రూ. 24వేలు అందచేశారు. వచ్చే విద్యా సంవత్సరంలో 500 మార్కులు దాటిన అందరికి రూ. 5వేలు అందచేస్తామని ప్రకటించారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు

వైసిపి కార్యాలయంలో

ఆత్మకూరు పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో మాజీ జెడ్‌పిటిసి సభ్యులు డాక్టర్ ఆదిశేషయ్య, పట్టణ అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనంద్ రెడ్డిల ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఎగురవేసి అందరికి స్వీట్లు పంచిపెటారు.

ప్రజాశక్తి-జలదంకి

మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, సచివాలయ కేంద్రాలు, పాఠశాలల్లో గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. పాఠశాలల్లోని విద్యార్థులు ఉదయం నుండే ముస్తాబయి పాఠశాలలకు కేరింతలు కొడుతూ చేరుకున్నారు. అన్నవరం తెలుగుదేశం పార్టీ యువ నాయకులు పూనూరు రామకృష్ణారెడ్డి పాఠశాల విద్యార్థులకు అట్టలు, నోట్స్ పుస్తకాలు, పెన్నులు అందజేశారు. విద్యార్థులకు స్వీట్లు, చాక్లెట్లను పంచిపెట్టారు. స్థానిక సర్పంచ్ గుమ్మడి మార్తమ్మ, అన్నవరం ఎంపిటీసీ కోర్సిపాటి మహదేవ రెడ్డితో కలిసి పలుచోట్ల జెండాను ఎగరవేసి వందన సమర్పణ చేశారు.

డాక్టర్ జెట్టిశేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో

78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగింది. కార్యక్రమంలో ట్రస్టు నాయకులు భోగేశ్వరరావు, జయరామిరెడ్డి, ప్రజాశక్తి మేనేజర్ కె.కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-వరికుంటపాడు

విధులుపట్ల అంకిత భావం తో పని చేస్తున్నటువంటి అగ్రికల్చర్ అసిస్టెంట్ శారదను వ్యవసాయ అధికారి రవికుమార్ అభినందంచారు.గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా స్థానిక అగ్రికల్చర్ కార్యలయంలో జాతీయ జెండాను ఎగుర వేశారు.ఈ సందర్భంగా రైతులకు అందుబాటులో ఉండి ప్రభుత్వ పథకాలను చేరువచేస్తున్నటువంటి శారదకు బహుమతిని అందజేశారు. ఆమె చేస్తున్న సేవలను కొనియాడారు.అదే విదంగా మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో పాఠశాలలో జాతీయ జెండాను ఎగరవేసి స్వీట్లు పంచి పెట్టారు.